# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 10, అక్టోబర్ 2025


## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ★ ఎమ్మెల్సీ దండే విఠల్

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గురువారం పెంచికల్ పేట్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేసి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### కొనసాగుతున్న మద్యం దుకాణాలకు

## దరఖాస్తుల స్వీకరణ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

జిల్లాలో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించగా అక్టోబర్ 9వ తేదీ వరకు కొమరం భీం జిల్లా వ్యాప్తంగా 34 మంది దరఖాస్తులు చేసున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ గురువారం పేర్కొన్నారు. జిల్లాలోని 32 మద్యం దుకాణాల దరఖాస్తులకు ఈనెల 18వ తేదీ వరకు ప్రభుత్వం గడువు విధించిందని, డిసెంబరు 1వ తేదీ **మిగతా 2లో..**







## ఎన్నికల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని మందమర్రి, తాండూర్, బెల్లంపల్లి మండల కేంద్రాలలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన కార్యచరణ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**నస్పూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం **మిగతా 2లో..**

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**సారంగాపూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియను గురువారం కలెక్టర్ అభిలాష్ అయినవ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అక్కడ ఆమె సౌకర్యాలు, హెల్ప్‌లైన్ డెస్క్ తనిఖీ చేసారు. నామినేషన్ తీసుకునే విషయంలో నిబంధనలు ప్రకారంగా అన్ని సరిచూసుకోవాలి ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదు. అక్కడ గల అధికారులు కలెక్టర్‌కు వివరాలు తెలిపారు.





## కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి ఖ్యాతిని చాటాలి

**మందమర్రి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో గురువారం రోజున డిపార్టుమెంటల్ వాలీబాల్ పోటీలను మందమర్రి సింగరేణి హై స్కూల్ మైదానంలో ఉదయం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనేని సుదర్శన్, క్రీడల హానరబుల్ సెక్రటరీ కార్తీక్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ డిపార్టుమెంట్ గేమ్, నియర్ బై గేమ్స్‌లో తమ యొక్క ప్రతిభను కనబరిచి కోల్ ఇండియా లెవెల్‌లో పాల్గొని సింగరేణి ఖ్యాతిని చాటాలని వారు అన్నారు. ఈ కార్యక్రమమంలో మందమర్రి స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం

### ● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

ఎప్పటికైనా బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్‌పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీసీ అభ్యున్నతి కోసం ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 9ను సవాల్ చేస్తూ బీసీలు రాజకీయంగా ఎదగొద్దనే దురుద్దేశంతో రెడ్డి జాగృతి సభ్యులు హైకోర్టులో పిటిషన్ వేశార న్నారు. ఇప్పటికైనా కేసుని వాపసు **మిగతా 2లో..**



# మహిళల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతాం - జిల్లా మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు వనజ**

నేరడిగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జిల్లా మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు మధుల్కర్ వనజ తన అనుచరులతో కలిసి బోథ్ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని మహిళలకు నెలకు 2500 ఇస్తానని నమ్మించి తమ గొంతు కోసిందని, ఉచిత బస్సు పేరిట మహిళలకు గొడవలు పెట్టిందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆడబిడ్డలను మోసం చేసిన వారు ఎవరు బాగుపడ్డట్టు చరిత్రలో లేదని అన్నారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలే గుణపాఠం చెబుతారని అన్నారు. అలాగే వాగ్దారి, మాదాపూర్ గ్రామస్తులు ఏకధాటిగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వాడికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాల



అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సాజన్, రవీందర్, పండరి, దేవేందర్, ప్రదీప్ ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి నూతన మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

### మద్యం టెండర్లు సజావుగా చేపట్టాలి

**- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ రఘురామ్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మద్యం టెండర్లు సజావుగా చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ రఘురామ్ అధికారులకు సూచించారు. నూతన మద్యం టెండర్ల ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అబ్కారీ శాఖ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా మద్యం టెండర్లలో దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ నెల 18న దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నేపథ్యంలో రెండో శనివారం(11న) దరఖాస్తులు స్వీకరించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ అధికారి జ్యోతి కిరణ్, సిఐలు రవి, రమేష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారిని హెచ్చరించారు. రెడ్డి జాగృతి సభ్యులు ఎన్ని కుట్రలు చేసినా ఎప్పటికైనా బీసీ రాజ్యాధికారాన్ని సాధించి తీరుతామని తెలిపారు. అన్ని బీసీ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నామని, దీనికి గాను బీసీలంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా రైతు అధ్యక్షులు వైరాగడే మారుతీ పటేల్, భోరడా గ్రామ ఉప సర్పంచ్ మొహర్లే తిరుపతి, బొట్టుపల్లి కమలాకర్, మందడే హనుమంతు, బోర్ద గ్రామ పటేల్ కొలె సదాశివ్, మొహర్లే శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే జడ్పిటిసి, ఎంపిటిసి టికెట్లు కేటాయించాలి

కెరమెరి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కార్యకర్తల అభిప్రాయం మేరకు జడ్పిటిసి ఎంపీటీసీ టికెట్లను స్థానికుల కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆత్రం కుసుమరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇతర మండలాలకు చెందిన స్థానికేతర్లు కెరమెరి జడ్పిటిసి టికెట్టు తనకేనని జిల్లా పరిషత్ చైర్మన్ తానే అవుతానని ప్రగల్భాలు పలికి కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు ఎట్టి పరిస్థితుల్లో స్థానికేతరులకు టికెట్టు కేటాయిస్తే ఒప్పుకునే ప్రసక్తి లేదన్నారు వారిపట్ల అధిష్టాన వర్గానికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేషరావు, కవుడే మూతిరాం, తులసిరామ్, మాలి సంఘం మండల అధ్యక్షులు కొట్రంగి తిరుపతి, కార్యకర్తలు మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు

పెంచికల్‌పేట్, అక్టోబర్ 09,ప్రభాతవార్త

పెంచికల్ పెట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన జెడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ కేంద్రం వద్ద ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏర్పాట్లు చేశామని ఎస్సై తెలిపారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి సభాలు సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు.



## ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా మెడికల్ క్యాంపు

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 09,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం వేంపల్లి గ్రామంలో 38 మంది వాలంటీర్లతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో లోనవెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత, వైద్య సిబ్బంది 60 మందిని పరిక్షించి బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. అనంతరం అవసరమైన మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం తూడూరు దత్తాత్రేయ, అధ్యాపకులు దుర్గం జనార్ధన్, జె. మహేష్,డి. సంతోష్, లక్ష్మయ్య,విద్యార్థులు తి.రాంకుమార్, బి. భవ్యశ్రీ, శి. రచన, దీ. వినేష్,పోచుబాయి, ఆంజనేయ ప్రసాద్, వి.జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించే సదరం క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగులకు సదరం శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 13న మానసిక వైకల్యం, 14న మూగ, చెవిటి, 17న ఎముకలు, 21న రక్తస్రావ రుగ్మత, సికిల్ సెల్, తలసీమియ, హిమోఫిలియా, 28న కంటి చూపు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పైన తెలిపిన తేదీలలో క్యాంపునకు హాజరయ్యేందుకు ముందు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో (పిహెచ్‌సి)లలో వికలత్వ పరీక్ష చేయించుకొని స్లాట్ బుక్ చేసుకొని తమ వెంట వికలత్వ ఆరోగ్య పరీక్ష చేయించుకున్న పత్రములతో పాటు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ క్యాంపునకు హాజరుకావాలన్నారు.



## కపాస్ కిసాన్ యాప్‌ను బహిష్కరించిన రైతులు

బోథ్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

సిసిఐ ప్రవేశపెట్టన కాపాస్ కిసాన్ యాప్‌ను సోనాల, చింతల్ బోరి గ్రామానికి చెందిన రైతులు గురువారం బహిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతుల పాలిట శాపంగా మారిన కపాస్ కిసాన్ యాప్ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం వ్యవసాయ అధికారికి రైతులు వినతి పత్రం అందజేశారు.

## ఇందారంలో తనిఖీ కేంద్రం ఏర్పాటు

జైపూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఇందారం గ్రామంలో పోలీస్ చెక్ పోస్ట్ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం తహసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఎంపీ ఓ శ్రీపతి బాబురావు, సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ వాహనాలను తనిఖీ చేశారు.



# అపోహలు వీడి నేత్ర, అవయవ దానానికి ముందుకు రావాలి

## నేత్ర, అవయవదానంపై జనహిత సేవా సమితి కృషిని అభినందిస్తూ సత్కారం

**బెల్లంపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కళాశాలలో సదశయా ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నేత్ర అవయవ దానం కొరకు ప్రజలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తొమ్మిది నేత్రదాన కార్యక్రమాలు నిర్వహించిన బెల్లంపల్లి జనహిత సేవా సమితి యొక్క సేవలని అభినందిస్తూ తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు సదశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ జనహిత సేవా సమితి సభ్యులు డోలి సుకుమార్, భీమిని కనకయ్యలను, ఈ సంవత్సరంలో నేత్రదానం చేసిన ఐదుగురు నేత్రదాతల కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి మెమోంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ప్రజలందరు అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని, ఈ సత్కారానికి కారణమైన నేత్ర అవయవ దానం కొరకు ముందుకు వస్తున్న దాతలకి అవగాహన కల్పిస్తున్న జనహిత సభ్యులని నేత్రదాతల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దిలావర్‌పూర్ కేజీబీవీ విద్యార్థినికి బంగారు పతకం

**దిలావర్‌పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**




నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి బాక్సింగ్ అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దిలావర్‌పూర్ కేజీబీవీ పాఠశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని యు. పల్లవి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. పదవ తరగతికి చెందిన విద్యార్థిని జి అక్షయ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఈనెల 10, 12న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ విద్యార్థులను ఎస్ఓ అపర్ణ, పిఈటి జయ, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చందుల స్వామి, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక


**దహెగాం, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



దహెగాం మండలంలోని బీబ్రా గ్రామ మాజీ సర్పంచ్ దిగువ స్వప్న శ్రీను సింగ్ దహెగాం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ షాకీర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తణుకు నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగాలి

**వేమనపల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త**



స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ ఆదేశించారు. సర్పంచు, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎన్నికల అంశాలపై ఆరా తీసారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్లు, అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫొటో ఓటరు స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ, ఫలితాల ప్రకటన తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తహసీల్దార్ సాయిబాబు, ఎంపిడిఓ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరికలు

**బోథ్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని మర్ల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిర్సే సంజీవ్ గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సంజీవ్ మాట్లాడుతూ పార్టీ కోసం పాటుపడుతున్న నాయకులకు గుర్తింపు లేదని ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో ఉండలేక బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , మల్లపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్లు ఎవరు వేయలేదు

**సారంగాపూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు. మండలంలో 14 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటిసి స్థానం కలదు. ఎవరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. ఎందుకంటే ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ల గురించి కోర్టులో కేసు ఉండడం ద్వారా కోర్టు తీర్పు తర్వాత వేస్తామని పోటీ దారులు ఉన్నారు. గురువారం ఒక్క నామినేషన్ కూడా రాలేదని ఎంపీడీవో లక్ష్మీకాంత్ తెలిపారు.

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**బోథ్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

మండలంలోని 10 ఎంపిటిసి, 1 జెడ్పిటిసి స్థానాలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ అధికారులు విడుదల చేశారు. అలాగే ఓటర్ల జాబితాను కూడా ప్రదర్శించారు. గురువారం నుండి మూడు రోజులపాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని ఎంపీడీవో రమేష్ పేర్కొన్నారు. నామినేషన్ వేయదలిచే అభ్యర్థులు గ్రామపంచాయతీ బకాయిలు చెల్లించి అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.





## రామకృష్ణాపూర్‌లో ఓటు చోరీ సంతకాల సేకరణ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో రామకృష్ణాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరికి పాల్పడిందని, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను కోల్పోయిందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను రక్షించేందుకు ప్రతి ఓటరుని చైతన్యవంతునిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులతో వ్యక్తిత్వ వికాస శిక్షకుడు

**సారంగాపూర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

మండలంలోని జామ్ గ్రామంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో గురువారం వ్యక్తిత్వ వికాస శిక్షకులు ముండాల విలాస్ పదవ తరగతి విద్యార్థులకు టైమ్ మేనేజ్మెంట్, బోర్డ్ ఎగ్జాం ప్రిపరేషన్ పై స్ఫూర్తిదాయక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం మంచి విద్యను నేర్చుకోవడంతో ఎలాంటి అవకాశాలనైనా అందిపుచ్చుకోవచ్చు అని, విద్యతో ఏదైనా సాధ్యమని, తల్లిదండ్రులు మీకోసం మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని విద్యను నేర్పిస్తున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటరు, ఇదే తొలిమెట్టు అని ఆయన తెలుపుతూ మీరెప్పుడు తల్లిదండ్రులను విద్య నేర్పిన ఉపాధ్యాయులను దేశాన్ని మర్చిపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సొంతగూటికే చేరిన మాజీ చైర్మన్

**దిలావర్పూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల సైరన్ మోగడంతో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీలలో చేరికలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో దిలావర్పూర్ మండలంలోని కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఉజారం మహేష్ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో మన పార్టీ సత్తా చూపించాలని పేర్కొన్నారు. ఇందులో సీనియర్ నాయకులు సుభాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సిరికొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



సిరికొండ మండల కేంద్రంలో మహిళలు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గునుగు, తంగేడు, బంతి పూలతో బతుకమ్మలను అలంకరించి, ఉయ్యాలా పాటలు, కోలాటాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు జరిగిన ఊరేగింపులో చిన్నారులు, మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుని, ప్రసాదాలు సమర్పించి, ఊరి చెరువులో బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.